ఎపిఎస్‌పి విద్యార్థులకు ఐడీ కార్డుల అందజేత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఐడి కార్డులు ధరించడం వల్ల విద్యార్థులకు వ్యక్తిగత క్రమశిక్షణ, ఉన్నతమైన మూర్తిమత్వం చేకూరుతుందని ఎపిఎస్‌పి పాఠశాల హెచ్‌ఎం కె.గాయత్రి అన్నారు. రమణయ్యపేటలోని స్కూల్ ప్లస్ ఇంచార్జ్ సత్యవోలు శ్రీనివాస్, ఇంటర్మీడియట్ ఇన్‌ఛార్జి కందుకూరి పాల్ రాజు కృషితో సుమారు 1000 మంది విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం ఐడి కార్డ్స్ అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ 7న జరగబోయే మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా విద్యార్థులందరికీ ఐడి కార్డ్స్ ఏడవ తారీకు లోగా అందజేయాలనే ఆకాంక్షతో ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు పాల్ రాజును అభినందించారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ కర్రి దుర్గాదేవి మాట్లాడారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అన్ని వర్గాలూ ఐక్యం కావాలని, భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి దేశంలోనే సకల జనులకు ఆ ఫలాలు అందించడమే డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి అని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్, బుద్ధ విహార్ అధ్యక్షుడు డాక్టర్ కె.బాబ్జీ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాకినాడ అంబేద్కర్ భవన్‌లో భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. సామాజిక న్యాయ సాధన సమితి అధ్యక్షురాలు డాక్టర్ భానుమతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు హాజరై ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.బాబ్జి మాట్లాడుతూ అంబేద్కర్ తన కుటుంబాన్ని జీవితాన్ని త్యాగం చేసి ఈ దేశానికి చేసిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ అంబేద్కర్ అందరు వాడు అని కొందరు వాడు కాదని చెప్పారు. ఈ దేశంలోనే బహుజనులను కలవనీయకుండా రాజ్యాధికారానికి

సదస్సులో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ మాజీ విసి డాక్టర్ కె.బాబ్జి

దూరం చేసి కొన్ని పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని అందరూ సమైక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ అడ్వకేట్ జవహర్ అలీ మాట్లాడుతూ పాలకులు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మైనారిటీ బహుజనులను వివక్షకు గురి చేస్తున్నారని ఈ పరిస్థితిని గమనించి బడుగు బలహీన మైనార్టీ వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ఒక చారిత్రక నేపథ్యం ఒక తాత్విక పునాది ఉందని తెలిపారు.

ఐదు వేల సంవత్సరాల సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో విశేషమైన మార్పులకు రాజ్యాంగం ఒక దిక్సూచి అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దడాల సుబ్బారావు, బామ్ షెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాముడు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం లౌకిక విధానాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, నేడు అగ్రకుల ఆధిపత్య రాజకీయ పార్టీలు రాజ్యాంగానికి వక్ర భాష్యాలు చెబుతూ అమలు చేయకుండా దళిత బహుజనులకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. దీనిని ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. బిజెపి ప్రభుత్వం నేడు రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో ఎత్తివేసే ప్రక్రియను ప్రారంభించాలని చూస్తోందన్నారు. ఒబిసిలకు క్రీమీలేయర్ పేరుతో నష్టం చేకూరుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ సాధన సమితి, అంబేద్కర్ బుద్ధ విహార్ నాయకులు పలువురు దళిత సంఘాల నాయకులు, మేధావులు, డాక్టర్లు, అడ్వకేట్లు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ పేపర్స్ స్వీకరిస్తున్న ఇఒ, చైర్మన్

సత్యదేవుని దర్శించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-శంఖవరం

రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శుక్రవారం అన్నవరం సత్యదేవుని దర్శించుకున్నారు. దేవస్థానంలో ఇఒ వి.త్రినాథరావు, చైర్మన్ ఐవి రోహిత్ ఆధ్వర్యంలో అధికారులు ఆయనకు ఆలయ లాంచనాలతో స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నర్సీపట్నం మండలం బలిఘట్టంలో అన్నవరం దేవస్థానం నిధులతో 2016లో నిర్మించిన సత్యదేవుని ఆలయాన్ని స్పీకర్ అయినపాత్రుడు రత్నగిరి కొండకు దత్తత ఇచ్చే ప్రొసీడింగ్ పేపర్లను ఇఒ, చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ కొండలరావు, ఇంజనీరింగ్ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -రౌతులపూడి

మండల కేంద్రమైన రౌతులపూడిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగా సూరిబాబు, వరహాలు డిమాండ్ చేశారు. గురువారం రాత్రి ఎస్‌ఎఫ్ఐ బృందం ఆధ్వర్యంలో వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహంలో 120 మంది విద్యార్థులు ఉంటున్నారని వసతి గృహంలో ఆర్వో ప్లాంట్ శిథిలావస్థకు చేరుకోవడంతో తాగడానికి మంచినీరు సైతం అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. సంబంధిత సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వాట్సప్‌లో వినతి పత్రం పంపించారు.

యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 13న నిర్వహించే యువ ఉత్సవాలలో పాల్గొని యువత తమ ప్రతిభను నిరూపించుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పిలుపుచ్చారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ ఉత్సవ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా యువజన అధికారి దూలం కిషోర్‌తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెతికి తీసే లక్ష్యంతో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ యువ ఉత్సవ్ పేరుతో యువతకు వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కాకినాడ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో యువ ఉత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 13న యానాం రోడ్డు పటవల దగ్గర ఉన్న పైడా

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు. వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఇతర వివరాలకు 9000340938 నెంబరులో సంప్రదించాలన్నారు.

ఘనంగా హోం గార్డ్స్ అవతరణ దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం 62వ హోమ్‌గార్డ్స్ యూనిట్ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎఎస్‌పిలు ఎంజెవి.భాస్కరావు, ఎస్.శ్రీనివాస్, డిఎస్‌పి కెవిసెస్.శ్రీనివాస్, ఆర్ఐ కె.వెంకటరావు పర్యవేక్షణలో పెరేడ్ కమాండర్ కె.రాజేష్ నాయుడు ఆధ్వర్యాన పెరేడ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ హోమ్‌గార్డుల గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన నలుగురు హోమ్‌గార్డ్స్, కంపెనీ కమాండర్స్‌గా ప్రమోట్ అయిని ఆరుగురు హోమ్‌గార్డ్స్‌కు ఎస్‌పి అభినందనలు తెలిపి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు, సంఘ విద్రోహశక్తుల అణచివేత, ప్రకృతి వైపరీత్యాలు వంటివి సంభవించినప్పుడు పోలీస్ బలగాలతో పాటు సమానంగా ప్రజా రక్షణ, సమాజ శ్రేయస్సులో ముందుండి తమ సేవలను నిస్వార్థంగా ప్రజలకు అందజేయడంలో హోమ్‌గార్డుల పాత్ర ఎంతో కీలకమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నియంత్రణ, సిఐడి, టాస్క్ ఫోర్స్, పోలీస్ అంతర్గత భద్రత పోలీస్ వాహనాల డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో

గౌరవ వందన స్వీకరిస్తున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

భద్రత అనేక టెక్నికల్ విభాగాలు వంటి అనేక విభాగాల్లో తమ సేవలను అందిస్తున్నారన్నారు. డిప్యూటేషన్ విధానంపై వివిధ ప్రభుత్వ శాఖల్లో వీరి సేవలను వినియోగిస్తున్నట్టు తెలిపారు. విఐపిల బందోబస్తులు, నైట్ బీట్స్, డే బీట్స్, కమ్యూనికేషన్ విభాగాల్లో వీరు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హోమ్‌గార్డుల సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి ఆరోగ్య భద్రత పథకం కింద వైద్య సాయం అందించడానికి నిర్ణయించిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహమూర్తి, కాకినాడ ఎస్‌టిపిఒ, టౌన్ సిఐ, ట్రాఫిక్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు

విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలను ఉపసంహరించాలి

ప్రజాశక్తి-పిఠాపురం

ప్రజలపై విద్యుత్ భారాలు మోపే ట్రూ అప్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, అదానీ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని రౌండ్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కోనేటి రాజు, శాఖ రామకష్ణ, డి.సత్యనారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు నాయకులు కె.చిన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.విశ్వనాథం, వీరబాబు, రజక సంఘం నాయకులు కె.నాగేశ్వరరావు, సూర్యనారాయణ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ భారాలు ప్రజలపై మోపబోమని హామీ ఇచ్చారని, కానీ 2022-23లో వాడిన విద్యుత్ బిల్లులు చెల్లించిన దానికి సర్దుబాటు ఛార్జీ, ఇడి ఛార్జీ పేరుతో ప్రజలపై అనేక భారాలు మోపి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సంఘాల నాయకులు జివిఎస్.భాస్కర్, సూర్యచక్రం, కె.మణి, గోపాలకృష్ణ, శ్రీను, సత్తిబాబు, కె.అప్పన్న, అప్పారావు, పి.చంటి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-కాకినాడ

మగ ఆరోగ్య కార్యకర్తలను తొలగించకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు డి.ఎ.రత్నరాజు, ప్రధానకార్యదర్శి చీకట్ల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉమ్మడి ఎపిలో 2001, 2002లో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా మగ ఆరోగ్య కార్యకర్తలను నియమించారన్నారు. వీరు దాదాపు 1500 మంది ఉన్నారన్నారు. 20 ఏళ్ల నుంచి ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నారన్నారు. ఏ నాటికైనా రెగ్యులర్ అవుతామన్న ఆశతో అరకొర వేతనాలతో అవికూడా సకాలంలో రాకపోయినా ఇంతకాలం ఉద్యోగాలు చేసుకుంటూ వస్తున్నారన్నారు. కానీ ఇటీవల ఎపి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు మగ ఆరోగ్య కార్యకర్తలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు.

నేడు పత్తిగొందిలో అంబేద్కర్ నాటకం

ప్రజాశక్తి-తాళ్లరేవు

పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో కెవిఎస్ కన్వెన్షన్‌లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై శనివారం 'సంఘం శరణం గచ్ఛామి నృత్య కళారూప నాటకం ప్రదర్శించనున్నట్లు ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ తెలిపారు. సాయంత్రం 6 గంటలకు కళారూప నాటకం ప్రారంభమవుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

కార్టూ'నిజం'



మరిడమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ ఆసాదులు, వేద పండితులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

మరిడమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ ఆసాదులు, వేద పండితులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

15న గుంటూరులో మాల మహా గర్జన సభ

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15న గుంటూరు జిల్లా నల్లపాడులో నిర్వహించే మాల మహా గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ కోరారు. దళిత నాయకులు జుత్తుక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క దళిత నాయకుడు సభకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బుంగ సతీష్, మాతా సుబ్రహ్మణ్యం, మురారి రవికుమార్, బాబీ, నాగేంద్ర, జోడా చైతన్య పాల్గొన్నారు.

షష్టి ఉత్సవాలను పరిశీలించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-జగ్గంపేట

సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఉత్సవాలలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా డిఎస్‌పి శ్రీహరి రాజు, సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ పరిశీలించారు. మండలంలోని కాట్రావులపల్లిలో ఉత్సవాల ఏర్పాట్ల గురించి ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కిర్లంపూడి మండలం కృష్ణవరంలో ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. జగ్గంపేట, కిర్లంపూడి ఎస్ఐలు రఘునాథరావు, సతీస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని దివిలి, తిరుపతి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. దివిలి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను, తిరుపతిలో కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు, తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, బుజ్జి, రేలంగి వెంకటరావు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు అధ్యక్షతన పిసిపిఎన్‌డిటి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశుసంక్షేమ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. గర్భస్థ పిండం ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 11 ప్రభుత్వ, 104 ప్రైవేటు మొత్తం 115 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. వీటిపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహిస్తామన్నారు. గత ఏప్రిల్ నెల నుంచి నవంబర్ వరకు 8 డెకాయ్ ఆపరేషన్లు, 175 ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశుసంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ మేనరిక వివాహాలు, బాల్య వివాహాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆర్‌డిఒ ఆదేశించారు. గ్రామస్థాయిలో ఎఎన్‌ఎం, ఆశ వర్కర్లు గర్భిణుల గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. రెండు నెలలకు ఒకసారి నిర్వహించే పిసిపిఎన్‌డిటి డివిజన్ స్థాయి సమన్వయ కమిటీలోని ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలో పిసిపిఎన్‌డిటి చట్టానికి సంబంధించిన బోర్డులను, వాల్ పోస్టర్లను, ధరల పట్టిక, ఫిర్యాదుల కొరకు టోల్‌ఫ్రీ నెంబర్ 1800-425-3365ను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఒక స్కానింగ్ సెంటర్ అడ్రస్ మార్పు, ఒక ఉద్యోగి మార్పు, ఒక మిషన్ యాడింగ్‌కి సంబంధించిన ప్రతిపాదనలు కమిటీ చర్చించి జిల్లా స్థాయి కమిటీ అమోదానికి పంపించామని తెలిపారు. డిఐఒ డాక్టర్ కెవి.సుబ్బరాజు మాట్లాడుతూ మొదటిసారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదేని తప్పుకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తామన్నారు. రెండోసారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదేని తప్పుకు ఐదేళ్ల జైలు శిక్ష రూ.50 వేల జరిమానా విధిస్తామన్నారు. ఈ సమావేశంలో వన్ టౌన్ ఎస్ఐ సిహెచ్.కుమార్, జిజిహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ మల్లిబాబు

నూరున్నీసా బేగం, పిఠాపురం సిహెచ్‌సి పిడియాట్రిషియన్ డాక్టర్ ఎం.కీర్తి ప్రియ, ఎన్‌జిఒలు కె.సింహాద్రి, డి.నాని, హెల్త్ ఎడ్యుకేటర్ పి.సత్యవతి, హెల్త్ అసిస్టెంట్ కె.గోవింద్, ఎల్.శతి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుయ్యేరు రహదారిని వెంటనే నిర్మించాలి

ప్రజాశక్తి-కాజులూరు

గొల్లపాలెం కుయ్యరు రహదారిని వెంటనే నిర్మించాలని యుటిఎఫ్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రహదారిని వారు పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం ఎంతో ఆర్భాటంగా అప్పటి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ రూ.36 కోట్లతో నిర్మించేందకు ఈ రహదారికి శంకుస్థాపన చేశారు. నాడు మంత్రి వేణుగోపాలకష్ణ సంవత్సరంలోపు ఈ రహదారి పూర్తి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అతీగతీ లేకుండా పోయిందన్నారు. రోడ్డు వెంబడి ఉన్న చెట్లను నరికివేసి అక్కడక్కడా మరమ్మతులు చేశారని తెలిపారు. ఈ ప్రధాన రహదారితో పాటు గ్రామాలకు వెళ్లే రహదారులు కూడా పూర్తిగా ఛిద్రమయ్యాయని ఆయన తెలిపారు. ఈ ప్రధాన రహదారిలో మూడు ప్రధాన వంతెనలు ఉండగా ఒకటి మాత్రమే ఇప్పటివరకూ పూర్తయ్యిందని, మిగతా రెండు వంతెనలు కనీసం ప్రాథమిక దశలో కూడా లేవన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారిపై దృష్టి సారించి వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వల్లు రాజబాబు, కురుపూడి భూచక్రం, పెంకే రవితేజ పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-కోటనందూరు

కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని పట్టణంలో శుక్రవారం బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర రూ.1400 ప్రకటించిందని, వైసిపి పాలనలో బస్తా ధాన్యంకు రూ.2400 మద్దతుధర ప్రకటించినట్టు తెలిపారు. చంద్రబాబు ధాన్యం ధర రైతులకు ఘనంగా తగ్గించిందని, మంత్రి నాదెండ్ల మనోహర్ చంద్రబాబును తప్పుపట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం దళితులను బిసిలను

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి దాడిశెట్టి రాజా

ఎదగనీయకుండా అక్రమ కేసులు బనాయిచి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తాను సెజ్ భూములను కబ్జా చేసినట్టు యనమల రామకృష్ణుడు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని చెప్పారు. రైతుల దగ్గర నుండి వారి ఇష్టపూర్వకంగా భూమిని కొనుగోలు చేయడం ఆక్రమణ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దెబ్బ శ్రీను, పోతల లక్ష్మణ్, లగుడు శ్రీనివాస్, రాయి మేరీ అవినాష్, జగటాల వీరబాబు, ఇతరులు పాల్గొన్నారు.

నేడు పేరెంట్స్, టీచర్స్ మీట్

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 79 ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ డే నిర్వహిస్తామని ఎంఇఒ చౌదరి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఉన్న వసతులు, విద్యా బోధన, మధ్యాహ్న భోజనం నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్యం, పాఠశాలకు అవసరమైనవి గుర్తింపు తదితర అంశాలను గుర్తిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, విద్యార్థుల సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేస్తారన్నారు.

లారీలను కృష్ణా జిల్లాకు పంపిస్తున్న అధికారులు

ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

ప్రజాశక్తి-కాజులూరు

వరదలతో సతమత అవుతున్న కృష్ణాజిల్లాలో పండించిన ధాన్యాన్ని స్థానిక రైస్ మిల్లర్లు దిగుమతి తీసుకోవాలని తహశీల్దారు ఎల్.శివకుమార్ కోరారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కృష్ణాజిల్లాలో పండించిన ధాన్యాన్ని అక్కడ స్థానికంగా రైస్ మిల్లర్ల వద్ద గొడౌన్ సదుపాయం పూర్తిస్థాయిలో లేకపోవడంతో స్థానికంగా గల రైస్ మిల్లర్లు అక్కడ పండించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు స్థానిక జగన్నాథగిరి రఘురామ రైస్ మిల్ నుండి లారీలను కృష్ణాజిల్లాకు పంపినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ఈశ్వరరావు, సత్యనారాయణ, అధికారులు వర్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు అసలు నివాళి అన్నారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్, ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగిన ప్రముఖుల్లో అంబేద్కర్ ముఖ్యుడని కొనియాడారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్, ఐద్వా రాష్ట్ర నాయకులు సిహెచ్.రమణి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.సురేష్ కుమార్, కె.సింహాచలం, దాకే సత్యనారాయణ, సిహెచ్.అజయ్‌కుమార్, ఎం.పద్మనాభం, బత్తుల రవికుమార్, యువివి.సత్యనారాయణ, ఏడుకొండలు పాల్గొన్నారు. స్థానిక కచేరి పేటలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి, ఐద్వా టౌన్ ప్రెసిడెంట్ జి.భూలక్ష్మి, ఆదిలక్ష్మి మాట్లాడారు. బి.గంగాభవాని, ఎల్.ఝాన్సీ, కె.చిన్న లింగం, లలిత, రేణుక, డి.శ్రావణి, ఎస్.రాజు, ఎం.డేవిడ్ రాజు, పి.అనంతలక్ష్మి, ఎస్.వీరలక్ష్మి, కె.అనంతలక్ష్మి, మేడిశెట్టి సత్యవతి, డి.సావిత్రి, నల్లం తులసి లక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఇంద్రపాలెం జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు కార్యాలయంలో నగర కన్వీనర్ మలకా వెంకటరమణ అధ్యక్షత నివాళులర్పించారు. సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షులు జి బేబీ రాణి, జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచెపు సత్తిరాజు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి, సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, కాకినాడ జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి అనపర్తి ఏడుకొండలు, సిఐటియు ఆఫీస్ కార్యదర్శి రాణి పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలో సిఐటియు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ కన్వీనర్ టి.రాజా, నాయకులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడారు. దుర్గాప్రసాద్, రాంబాబు, కోట బాబు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి తహశీల్దారు కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి గంటిమల అప్పారావు, వార్డెన్ వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ మండలాధ్యక్షులు కొరుప్రోలు హరిబాబు పూల వేసి ఘనంగా నివాళిలు అర్పించారు

పెద్దాపురం సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతి కుమార్, నాయకులు నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్ దారుపురెడ్డి కృష్ణ, ఎన్.నరసింహమూర్తి, కె.అప్పన్న, వడ్డి సత్యనారాయణ, హనుమంతు, సుబ్బలక్ష్మి, ఆర్.వీరరాజు పాల్గొన్నారు. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ తుమ్మల బాబు మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, గెడ్డం పెదకాపు, మహమ్మద్ ఆరిఫ్ అలీ, రంధి సత్యనారాయణ, యాళ్ల వీరబాబు, కొరుపూరి రాజు పాల్గొన్నారు.

గొల్లప్రోలు దళిత సంఘాల నాయకులు మారెళ్ల సోమరాజు, బి.రాఘవులు నివాళులర్పించారు. మారెళ్ళ రామారావు, ముడద సత్యనారాయణ. దాసరి రఘు, సింగులూరి ప్రసాద్, మడికి శ్రీను, డి.లోవ కుమార్, ఎం.ప్రకాశ్, బి.సిద్ధు, కెవిపిఎస్ నాయకులు ఏలేటి నాని బాబు పాల్గొన్నారు.

కాజులూరు రంజిత్ కుమార్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో యాళ్ల వెంకటరమణ, యాళ్ల రవి, చోడిశెట్టి శ్రీను, కుటి రంజిత్ కుమార్, కడిమి ధనరాజు, శివ, గుత్తాల రామ్‌ప్రసాద్ నివాళులర్పించారు.

పిఠాపురం స్థానిక రథాల పేటలోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసు పూలమాలు వేసి నివాళులర్పించారు. దానం లాజర్‌బాబు, బిఎన్.రాజు, చెల్లుబోయిన సతీష్ తదితరులు పాల్గున్నారు. మాజీ ఎంపీ వంగా గీత పార్టీ కార్యాలయం వద్ద నివాళులర్పించారు.

తాళ్లరేవు కెవిపిఎస్ నాయకులు విప్పర్తి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వడ్డి ఏడుకొండలు, వల్లు రాజబాబు, వాకపల్లి చిరంజీవి, అత్తిలి బాబూరావు, రోళ్ల చక్రవర్తి, పెయ్యల రమేష్, ఉంగరాల బూరిబాబు, జక్కల చిన్నారి, ఎలిపే నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జగ్గంపేట మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. వైసిపి నాయకులు రావుల గణేష్, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, జాన్ వెస్లీ పాల్గొన్నారు.

సామర్లకోట వైసిపి ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు, కౌన్సిలర్ నేతల హరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, పిట్టా సత్యనారాయణ, లింగం శివప్రసాద్, అందుగుల రాధాకృష్ణ, జివి రాఘవ మాస్టారు, అందుగుల జార్జి చక్రవర్తి, సలాది వెంకటేశ్వరరావు, పిట్టా చంద్రశేఖరు, గొల్లపల్లి కామరాజు, నేతల హరిబాబు, వారా సుధాకర్ నివాళులర్పించారు.

కోటనందూరు శాసనమండలి సభాపక్ష నేత యనమల రామకృష్ణుడు తేటగుంటలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుని, తొండంగి, కోటనందూరు మండలాల దళిత నాయకులు పాల్గొన్నారు.

శంఖవరంలో అధికారులు పోతురాజు, శర్మ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు

ప్రత్తిపాడు వైసిపి నాయకులు ముదునూరి మురళి కృష్ణంరాజు ఘనంగా నివాళులర్పించారు.

కాకినాడలో నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కాకినాడలో నివాళులర్పిస్తున్న సిపిఎం, కెవిపిఎస్ నాయకులు

పెద్దాపురంలో..

పఠాపురంలో..

కోటనందూరులో..

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న పలువురు అరెస్ట్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం, గొల్లప్రోలు

ఎస్.యానాంలో పేకాట శిబిరంపై శుక్రవారం ఎస్ఐ సిహెచ్,రాజేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.32,690 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

గొల్లప్రోలు చెందుర్తిలో పేకాడుతున్న నలుగురిని అరెస్ట్ చేసి రూ.42 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో అమ్మిరాజు, గోవిందు సిబ్బంది పాల్గొన్నారు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ముమ్మిడివరం, కోటనందూరు

ఒక వ్యక్తి ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యాన్ని శుక్రవారం పోలీసులు స్వాధీనం వేసుకున్నారు. వివరాలు ఇవి.. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మహిపాల చెరువుకు చెందిన కాళ్లకూరి రాంబాబు తన ఇంట్లో పది బస్తాల పిడిఎస్ బియ్యం నిల్వ చేసినట్లు పక్కా సమాచారం రావడంతో దాడి చేసి ఆ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ మేరకు రాంబాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు.

కోటనందూరు తుని రూరల్ కొలిమేరులో 25 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్టు సివిల్ సప్లై అధికారి రాజు, తుని రూరల్ ఎస్ఐ కృష్ణమాచార్యులు తెలిపారు. గ్రామ సరిహద్దులోని కోళ్ల ఫారంలో దాచిపెట్టిన 500 బియ్యం మూటలను గుర్తించారు. ఈ తనిఖీల్లో విఆర్ఒలు శివరామకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి ముమ్మిడివరం

పోక్సో కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తు శుక్రవారం ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా ఒక ప్రకటనలో తెలిపారు. పి.గన్నవరం మండలం నాగుల్లంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు(ఎంటిఎస్)గా పిండి శ్రీనివాస్ పనిచేస్తున్నాడు. ఈ నెల 4న పాఠశాలలో బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లుగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఉపాధ్యాయుడి శ్రీనివాస్‌పై పోక్సో కేసు నమోదైంది. ఈ మేరకు ఎంఇఒ ఇచ్చిన నివేదిక మేరకు ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు డిఇఒ తెలిపారు.

ఎరువుల దుకాణాలపై కేసు

ప్రజాశక్తి-శంఖవరం

మండల కేంద్రంలో నిబంధనలు పాటించని రెండు ఎరువుల దుకాణాలపై కేసులు నమోదు అయ్యాయి. శుక్రవారం రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎం.స్నేహిత ఆధ్వర్యాన విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజీ అధికారులు రెండు విత్తనాల షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఇందు ఆగ్రో ఏజెన్సీలో తనిఖీ చేయగా, రిజిస్టర్ ప్రకారం ఉన్న నిల్వలకు వ్యత్యాసాన్ని గుర్తించారు. దీంతో షాపు యజమానిపై 6-ఎ కేసు నమోదు చేశారు. సుమారు రూ.1,34,213 విలువైన 11.020 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. పారామెక్స్ క్రిమిసంహారక ప్యాకేజీలపై యూనిట్ విక్రయ ధర లేనందున శివచెమ్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్‌పై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో అధికారులు వెంకట నాగ రాజు, నవీన్ కుమార్, వీరబాబు, కిషోర్ పాల్గొన్నారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సూరంపాలెంలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. ఈ దాడులకు సంబంధించి ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు చిట్టిబాబు, ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో వ్యక్తి మృతి
ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం దూబచర్ల వద్ద 16 నెంబరు జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి నల్లజర్ల ఎస్ఐ సోమరాజు తెలిపిన వివరాల మేరకు అనంతపురం నుంచి రాజమహేంద్రవరానికి దానిమ్మకాయల లోడుతో బొలెరో వ్యాన్ బయలు దేరింది. దూబచర్ల వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. రోడ్డు అవతలి వైపున కొవ్వూరు నుంచి ఏలూరు వైపు వెళుతున్న ఇసుక లారీని ఢీకొంది. వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.ా మరో ప్రమాదంలో లారీను కారు వెనుక నుండి ఢీకొట్టడంతో కారులోని ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాల య్యాయి. వీరిని ఏలూరు ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసులు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

అరబిందో ఫార్మా పైప్ లైన్లు తొలగించాలి

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

కోనపాపపేట మత్స్యకారులను నష్ట పరుస్తున్న అరబిందో పైప్‌లైన్ తొలగించి, రేషన్ కార్డు ఒక్కింటికీ నెలకు రూ.20 వేల నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోనపాపపేటలో ఆయన పర్యటించి మత్స్యకారులతో మాట్లాడారు.మత్స్య కారులకు సిపిఎం అండగా ఉంటుందని రాజశేఖర్ తెలిపారు. నాయకులు సిహెచ్.రమణి, యు.సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

71వ అంతర్ జిల్లాల స్త్రీలు, పురుషులు కబడ్డీ పోటీలకు ఎంపికై వెళుతున్న ఉమ్మడి జిల్లా స్త్రీలు, పురుషలకు టీములకు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, టిడిపి వాణిజ్య విభాగం కన్వీనర్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్(చిన్ని) శుక్రవారం క్రీడాదుస్తులు అందజేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ నాయకులు కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలకు బయలుదేరుతున్న సందర్భంగా రవిచంద్ర ప్రసాద్ క్రీడాకారులను ప్రోత్సాహిస్తూ ఈ క్రీడా దుస్తులను అందజేశారు.

యానాం వార్తలు

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎస్‌టిపిపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా ఉచిత లాప్‌టాప్‌లను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత టెక్నాలజీని సద్వినియోగం పరుచుకుని నైపుణ్యాలతో కూడిన విద్యను అభ్యసించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి చంద్రశేఖర్, విద్యాశాఖ అధికారి పిఎల్.ప్రవీణ్, వైస్ ప్రిన్సిపల్ జి.రత్నప్రభ, పివిఎస్.ప్రకాష్, ఎ.రామలింగేశ్వరావు, కళాశాల స్టాఫ్ పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - యానాం

పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రీజెన్సీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ జివిఎన్.నాయుడు అన్నారు. యానాం పర్యటనలో భాగంగా శుక్రవారం రీజెన్సీ పాఠశాల, కళాశాలలను ఆయన సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యా సంస్థల ప్రాంగణంలో పరిశుభ్రత ఆహ్లాదకరమైన వాతావరనాన్ని చూసి సంస్థ ప్రారంభం నుండి అంకితభావంతో పని చేస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టివిఎస్ఎస్వి.ప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మంచినీటి చెరువుల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

ప్రజల ఫిర్యాదుల మేరకు నియోజకవర్గంలో ఉన్న మంచినీటి చెరువులను ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నల్లచెరువు చుట్టూ విపరీతంగా పెరిగిన మొక్కలను తొలగించాలని, తక్షణమే టెండర్లకు పిలవాలని సూచించారు. ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరు మంచినీటి కాలంలోకి వదులుతున్నారని ఆ నీరు కలవకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మరింత ఆకర్షణీయంగా ఉండేందుకు 30 వేల మొక్కలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యానాం

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్, అంబేద్కర్ విజ్ఞాన భవన్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్ర శేఖరన్, కమిషనర్ ఖండవల్లి రామకష్ణ, పిడబ్ల్యుడి ఎఇ కాళ్ల నాగరాజు, జెఇ భాస్కర్, ఆది ద్రావిడ సంక్షేమ శాఖ అధికారులు కొంకే రవి, నల్లా ప్రకాష్ కొల్లు నూకంబరం, దళిత నాయకులు గిడ్డి బలరాం, పెట్టా హరి, మహిళలు కృపావతి, తోట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి-యానాం

సమావేశంలో మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు

ఓటు వేసిన ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌పై పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన నాలుగేళ్లుగా అబద్ధాలు చెబుతూ వచ్చారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు ఏ పనులు చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. తాను పాల్గొనే కార్యక్రమాల్లో పాల్గోనని ఎమ్మెల్యే అశోక్ చెప్పడం ఆయన అహంకారాన్ని సూచిస్తుందన్నారు. యానాంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ గూర్చి గవర్నర్, కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం ఏమిటని మల్లాడి ప్రశ్నించారు. తాను అభివృద్ధి పనులుకు నిధులు తీసుకువస్తుంటే ఎంఎల్ అశోక్ ఎన్నికోట్లు నిధులు తీసుకువచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు. రీజెన్సీ పరిశ్రమకు సంబంధించి యాజమాన్యం వివిధ శాఖలకు రూ.కోట్ల బకాయిలు ఉన్నాయని అందుకే అనుమతులు రావడం లేదన్నారు. నియోజవర్గంలో జరుగుతున్న వాటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

అల్లిపూడి కస్తూరిబా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కోటనందూరు

విద్యార్థులతో ప్రిన్సిపాల్ రాజేశ్వరి

అల్లిపూడి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలు వివిధ రకాల కలర్స్ పేపర్‌తో తయారు చేసిన ఇన్విటేషన్ కార్డులు పలువురిని ఆకర్షించాయి. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిపి జరిగే మెగా సమావేశానికి ఆహ్వాన పత్రికలను ఇవ్వడానికి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులే స్వయంగా తయారు చేశారు.

కలుషిత జలాలను నివారించాలి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

సముద్రంలో వేసిన పైప్‌లైన్ ద్వారా వెళ్తున్న కలుషిత జలాలను నివారించాలని సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కోనపాపపేటలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ పెరుమాళ్లపురంలో నిర్మిస్తున్న బల్క్ డ్రగ్ మందుల కంపెనీ వల్ల, దాని నుంచి వచ్చే వ్యర్థాలన్నీ సముద్రంలో కలపడం వల్ల మత్స్య సంపద నాశనం అయిపోతోందని, వలలు చిరిగి పోతున్నాయని తెలిపారు. తొండంగి, యు.కొత్తపల్లి మండలాల్లో మత్స్యకారుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. తొండంగి మండలంలో కొద్దిమందికి మాత్రమే నష్టపరిహారం ఇచ్చారని, ఉప్పాడ కొత్తపల్లి మండలంలో ఏ గ్రామంలోనూ మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఇప్పటికే అనేక వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల మత్స్య సంపద తగ్గిపోవడం లేదా నాశనం అయిపోతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడెంశెట్టి రాముడు, ఆదినారాయణ, యాకోబు, వెంకటరమణ పాల్గొన్నారు.

పేరెంట్స్ మీట్‌ను జయప్రదం చేయాలి

సామర్లకోట : పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పన, పిల్లలకు సామర్థ్యాల స్థాయిపై నిర్వహించే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలను విజయవంతం చేయాలని ఎంఇఒ వై.శివరామకృష్ణ తెలిపారు. విద్యాశాఖ ఆదేశాలతో మండలంలోని 72 పాఠశాలల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెగా పేరెంట్స్ డే సమావేశాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అకడమిక్ అంశాలు, విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు, విద్యార్థులు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఆదిత్యలో దినోత్సవం

గండేపల్లి : ఆదిత్య కళాశాలలో అంతర్జాతీయ లియో దినోత్సవాన్ని పురస్కరించుకుని, శుక్రవారం లియో క్లబ్ ఆఫ్ ఆదిత్య యూనివర్సిటీ, లయన్స్ క్లబ్ కాకినాడ స్పాన్సర్‌షిప్‌తో పర్యావరణ, సామాజిక, పాలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేగంగా మారుతున్న నేటి ప్రపంచంలో ఇఎస్‌జి ప్రాముఖ్యతను గురించి వివరించారు. కోరమాండల్ సిహెచ్.కృష్ణ కిషోర్ మాట్లడారు.

పాస్ పోర్టు పడిపోయినది

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, కొత్తపేట గ్రామానికి చెందిన కుంపట్ల ఆనంద రావు గారి కుమారుడు చిరు సత్య శ్రీహరి శ్రీరామ్ అను నేను **ది.20-08-2024** సం॥రం॥ తేదీన నా పాసుకోర్టును **నెం.L6553972** తీసుకుని కొత్తపేట సెంటరులో పాస్ పోర్టు ఆన్లైన్ చేయించుటకు జిరాక్సు తీయించి ఇంటికి వెళ్ళుచున్న సమయంలో నా పాస్ పోర్టు ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది. నా పాస్ పోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

కుంపట్ల చిరు సత్య శ్రీ హరి శ్రీరామ్
కొత్తపేట గ్రామం కొత్తపేట మండలం
డా॥బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9493955371

ప్రకటన

మా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఆర్యాపురం, సత్యనారాయణస్వామి గుడి వీధి, లంక అప్పారావు భవన్, డోర్ నెం. 12-22-60రు **(లేటు) లంక అప్పారావు గారి కుమారుడు లంక శ్రీనివాస చక్రవర్తి గారు** యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా-

మా క్లయింటు చోడిశెట్టి రాంబాబు గారు **ది. 31-12-2016 సం॥రం** తేదీని **బొమ్మాళి శ్రీనివాసరావు** గారి వల్ల శ్రీ రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం **దస్తావేజు నెం. 71/2017రుగా** రిజిష్టరు కాబడిన స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవరాఫ్ అటార్నీ రీత్యా క్రయం పొందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొందగోరియుండగా, సదరు **చోడిశెట్టి రాంబాబు** గారు షెడ్యూలు ఆస్తి వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో కలదనిన్నీ మరియు నిర్వివాద నిష్పేచీ ఆస్తి అనిన్నీ మా క్లయింటు తెలియజేసినారు. కాగా షెడ్యూలు ఆస్తికి సంబంధించిన **లింకు క్రయ దస్తావేజు నెం. 1663/2016రు** దస్తావేజు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గ మధ్యమంలో దివి. 26-08-2024వ తేదీన రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ వద్ద పోయినందున ది. 30-08-2024 సం॥రం తేదీని ఆంధ్రజ్యోతి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ నందున్నూ పేపర్ పబ్లికేషన్ ప్రచురించి, సదరు దస్తావేజు పోయినట్లుగా రాజమహేంద్రవరం అర్బన్ 2వ పట్టణపు పోలీస్ స్టేషన్ వారి నుండి నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్‌న్నూ దివి. 31-08-2024వ తేదీన పొందియున్నారు. కావున దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ ఏవిధమైన లావాదేవీలు / క్లయిములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో మాకు తెలియజేయవలెను. లేని యెడల ఏవిధమైన లావాదేవీలు / క్లయిములు లేవని భావించబడును. ఏడు రోజుల తరువాత వచ్చు క్లయిములు మా క్లయింటును బైండు చేయవు.

<u>షెడ్యూలు:</u> తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరి దర్మిలా కోరుకొండ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన, కోరుకొండ మండలం, కాపవరం గ్రామపంచాయతీకి చెందిన కాపవరం గ్రామం తాలూకు జిరాయితీ మెరక రి.స. నెం. 357/2రు పూరా య. 0.94ట్లున్నూ, రి.స. నెం. 382/1రు పూరా య. 3.89ట్లున్నూ వెరశి రెండు నెంబర్లు తాలూకు య. 4.83 ట్ల భూమిని 'శ్రీరామాంజనేయ టౌన్‌షిప్' అను పేరుతో లే-అవుట్ చేయించి ది రీజనల్ డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, రాజమండ్రి వారిచే C.No. 1755/2013/ R1, L.P. No. 120/2013/R రుగా అప్రూవ్ చేయించిన ప్లాను దాఖలా ప్లాటులలో ప్లాటు నెం. 34రు చ॥గ॥ 337.33లుకు హద్దులు, కొలతలు.

తూర్పు: ఇతరుల తాలూకు స్థలం - అ. 74.1లు. **దక్షిణం:** అ. 33-0లు వెడల్పు గల లే-అవుట్ రోడ్డు - అ. 62.0లు. **పడమర:** ప్లాట్ నెం. 35 స్థలం - అ. 66.0లు. **ఉత్తరం:** ప్లాట్ నెం. 37 స్థలం - అ. 30.0లు. *ఈ హద్దుల మధ్య చ॥గ॥ 337.33లు = 282.04 చ॥మీ॥ అందలి సర్వం ఈజ్‌మెంటు హక్కులతో సహా.*

<u>నా క్లయింటు లంక శ్రీనివాస చక్రవర్తి, సెల్: 92478 64848</u>

అల్లంకి రఘురామ్, అడ్వకేట్
డో.నెం. 28-4-23, జాంపేట, పెద్దవీధి
రాజమహేంద్రవరం - 533103, సెల్: 92474 65589
రాజమహేంద్రవరం
ది.06-12-24

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY
COLLEGE OF SPECIAL EDUCATION
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannayya University)
Uma Manovikas Nagar, Vakalapudi, KAKINADA - 533 005.
Ph.No.0884-3560844, 9491220349, 9440119828

ADMISSION B.ED.SE(ID) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (ID) Course under Management Quota & Spot Admission for the year 2024-25.
College Status : Non-Minority
Intake : 30

College Vacancy Position
Category A Left over Seats (Spot) : 6 + 3 (EWS)
Category B Management Quota : 7
Eligibility: Bachelor Degree or P.G. with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet-2024.
Photo Copies: SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the College Office by personally between 10 AM to 4 PM on or before 13-12-2024.

- S.P. Reddy, Executive Director and Correspondent

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P.No. 37/2024

Between:-
Dangeti Veera Rama AnjaneyuluS/o Dangeti Venkateswararo, A.C.Gardens Rajahmundry. District: EastGodavari
...Petitioner

And

1. G Rama KrishnaS/o Not known, Age.46 years, High School Road, Peravaram, Atreyapuram Mnadal
2. Mallavarapu Veeravenakata Satyanarayana, S/o veerabadram, D.No 3-5, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
3. Mallavarapu Durga Prasad, S/o Veerabadram, D.No 3-5, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
4. Midde Srinivas, S/o not Known, Age.47 years, High School Road, Peravaram, Atreyapuram Mnadal.
5. Sadanala Srinivas, S/o Suryanarayana, Vadapalli, Atreyapuram Mandal
6. Challa Krishna, S/o Not Known,Age.56 years, Moddurlanka, Kovvur Mandal,
7. Matta Rama Krishna, Ugipalem, Velicheru, Kovvur Mandal,
8. Vijay, S/o Not Known, Age.45, Mestri, SC Colony, Peravaram,
9. Subbarao, S/o not Known, Age.45 years, Maddurlanka,Kovvur mandal,
10. GRK Oil Mill, Opp Sivalaym Peravaram,
11. Tickle Flood Technologies Pvt., Ltd., Danvaipet, Gandhipuram, Rajmahendravaram.
12. Murali Krishna Agencies, V. Ravikuma, D.No. 8/398, Vedireswaram Road, Ravulapalem.
13. Surya Agencies, Near Krishna Residency, Ravulapalem.
14. Simhadri Steels, & Cement, Ground NM Complex, D.No. 11-95, Aditrya Nagar, NH 16, Morampudi Centre, Rajahmundry
15. Vijay Trader, Srinivas, D.No. 4-460/2, Navabharat Nagar, Bommuru, Rajahmundry,
16. Sri Chowdary Agencies, V. Sudhakar, D.No. 80-1-4/3, Ward No. 29, Near White House, AVA Road, Rajahmundry
17. Vijaya Iron Company, D.No. 7-18-35, Bandaru Vaari Street, Near ICICI Bank, Tyagaraj Nagar, Rajahmundry.
18. Meera Traders, D.No. 79-2-9/3, Mandavalli Street, Beside SBI Bank, Tilak Road, Rajahmundry
19. Godavari Steels, Mullapudi Srinivas, D.No. 7-35, Samisrigudem, NIdadhavolu, West Goavari,
20. Thandrangi Rajesh, S/o Not Known, D.No. 10-164, Balaji Nagar, Venkatapuram Panchayati, Chataparru Road, Eluru,
21. Matta Ramesh, S/o Not Known Age.34years, Peravaram.
22. N Durga Rao, S/o not known, Peravaram,
23. Bombay Tailors, Pecheti Umamaheswararo, S/o Suryanarayana, D.No. 3-240/4, Mogatadakala Veedhi, Peravaram, Atreyapuram.
24. Anantha Lakshmi, W/o Apparao, D.No. 2-50, Venkannababu Gudi Veedhi, Atreyapuram, East Godavari. Yerravaram.
25. Burugupalli Suresh Kumar, S/o Narasimhamurthy, Age.45 years D.No. 3-169, Sivalayam Road, Peravaram, Atreyapuram.
26. Nekuri Chantibabu, Age.56 years S/o Nekuri Chittayya, D.No. 3-159, Indiranagar, Konkuduru, Bikkavolu Mandal.
27. Ramesh, @Cittila ramesh, So not known, Peravaram, Near Rai venkateswara rao House, Peravaram.
28. Dangeti Ramu, S/oNot Known Age.43 years, Opp Seet Shop, Peravaram.
29. Gopi, S/o Not known, Age.42 years, Maddurlanka, Kovvur Mandal
30. Annamanedi Pattabhi Ramayya, S/o Paparao, D.No. 16-162, Lakshmi Janardahn colony,, Dowlaiswaram,
31. Sridhar, S/o Not known, Opp Caton pet raod, Dowlaiswaram
32. Vemula Veeraju, S/o Not known Opp Canara bank, Rajvaram, Atreyapuram Manal,
33. Parvathi parmesh Cement shop, Opp HDFC Bank, Vemagiri, Kadiyam mandal,
...Respondents

పై గ్రంధములో పిటీషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంటుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది. **10-12-2024** తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ **10.30** ని॥లకు హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

D.Md.అఫ్తాబ్
అడ్వకేట్, రాజమండ్రి
రాజమండ్రి
05-12-2024